ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 07.05.2025 సమయం:1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు.
2. పాకిస్తాన్ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రాజస్థాన్లో భారత వైమానిక దళం ఈరోజు, రేపు భారీ సైనిక విన్యాసాలు జరపనుంది.
3. భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పట్ల అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తోంది.
4. పాకిస్తాన్ పై ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల్లో ఈ రోజు సాయంత్రం 'ఆపరేషన్ అభ్యాస్' పేరుతో డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు.

రేవంత్ రెడ్డి రివ్యూ ఆన్ సింధూర్

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, పలువురు సైనికాధికారులు, డిజాస్టర్ మెనేజ్ మెంట్ అధికారులు ఈ సమావేశానికి హాజరై పరిస్థితిని సమీక్షించారు. కాగా ఢిల్లీలో ఉన్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను తక్షణం బయలుదేరి హైదరాబాద్ కు రావల్సిందిగా ముఖ్యమంత్రి సూచించారు. అలాగే వ్యూహాత్మకంగా కీలక ప్రాంతమైన హైదరాబాద్ లో తాజా పరిస్థితులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోవైపు ఈ సాయంత్రం హైదరాబాద్ లో నాలుగు ప్రాంతాల్లో జరగనున్న సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ ను ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షించనున్నారు.

MSL

REV - OP SINDOOR

పాకిస్తాన్లో ఉగ్రవాద స్థావరాలపై నిన్న రాత్రి భారత సాయుధ దళాలు జరిపిన ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య 25 నిమిషాల పాటు జరిగింది. పాకిస్థాన్లో, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లో 9 ఉగ్రవాద స్థావరాలపై ఈ ఆపరేషన్ నిర్వహించారు. సియాల్ కోట్లో ని సర్జాల్ క్యాంప్, పాకిస్తాన్లో బహవాల్ పూర్ లో మెహమూనా జోయా, మర్కజ్ తైబా మురిడికే, మర్కజ్ సుభానల్ల అనే ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేశారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లో సవాయినాలా, ముజఫరాబాద్ లోని సయ్యద్ నా బిలాల్, కోట్లి అబ్బాస్, కోట్లి గుల్ పూర్ ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం అయ్యాయి. భారత సైన్యం, వైమానిక దళం, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీలో సంయుక్తంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో.... భారత సైన్యానికి చెందిన కల్నల్ సోఫియా ఖురేషి, భారత వైమానిక దళానికి చెందిన వింగ్ కమాండర్ వ్యూమిక సింగ్, ఆపరేషన్ సిందూర్ తాలూకు వివరాలు తెలియజేశారు. పెహల్గాం ఉగ్రవాద దాడిలో మృతులు, బాధితులకు న్యాయం చేకూర్చేందుకు ఆపరేషన్ సిందూర్ చేపట్టామని వారు చెప్పారు. రాత్రి

ఒంటిగంట ఐదు నిమిషాల నుంచి ఒంటి గంటన్నర వరకు 25 నిమిషాల పాటు ఈ దాడులు జరిగినట్లు వారు వెల్లడించారు.

సైనిక చర్య జరిపిన పద్ధతి, ధ్వంసం అయిన ఉగ్రవాద స్థావరాల వివరాలను, సైనిక, పౌర వ్యవస్థలకు ఎటువంటి నష్టం కలిగించకుండా జరిపిన ఆపరేషన్ గురించి వారు వివరించారు. భవిష్యత్తులో పాకిస్తాన్ తలపెట్టే ఎటువంటి దుష్ట కార్యానికైనా జవాబు ఇచ్చేందుకు భారత సాయుధ దళాలు పూర్తిగా సన్నద్ధంగా ఉన్నాయని కూడా సోఫియా ఖురేషి చెప్పారు.

విశ్వసనీయమైన సమాచారం, సరిహద్దు ఆవల నుంచి ఉగ్రవాదంతో వారికి గల ప్రమేయం ఆధారంగా ఉగ్రవాద లక్ష్యాలను ఎంపిక చేశామని కల్నల్ సోఫియా ఖురేషి తెలియజేశారు. ఈ సందర్భంగా విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడారు.

కాగా రెసిస్టెన్స్ ఫ్రంట్ అనే ఒక ఉగ్రవాద సంస్థ తానే ఈ దాడి జరిపించినట్లు ప్రకటించిందని, రెసిస్టెన్స్ ఫ్రంట్ కు లష్కరే తయ్యిబాతో సంబంధం ఉందని ఆయన చెప్పారు.

NSD

IAF- EXERCISE

పాకిస్తాన్  అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రాజస్థాన్లో భారత వైమానిక దళం ఈరోజు, రేపు భారీ సైనిక విన్యాసాలు జరపనుంది. రెఫెల్ సుఖోయ్ 30, జాగ్వర్  యుద్ధ విమానాల విన్యాస శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు భారత వైమానిక దళం తెలిపింది. ఇది ముందుగానే  నిర్ణయించిన కార్యక్రమం అని చెప్పింది. ఈ మేరకు భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ నోటీస్ టు ఎయిర్ మెన్ సూచిక జారీ చేస్తూ ఈ మధ్యాహ్నం 3 గంటల 30 నిమి,ల నుంచి రేపు రాత్రి 9 గంటల 30 వరకు ఈ విన్యాసాలు కొనసాగుతాయని ఆ ప్రాంతంలో గగనతలంలో పరిమితులు అమల్లో ఉంటాయని తెలిపింది.

NSD

FLIGHTS CANCELLED - OPERATION SINDOOR

పాకిస్తాన్ లో ఉగ్రవాద శిబిరాలపై చేపట్టిన సైనిక చర్య ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో, అనేక దేశీయ విమానాలు రద్దు అయ్యాయి. జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, చండీగఢ్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను ఈ నెల 10వ తేదీ వరకు రద్దు చేసినట్లు ఒక ప్రకటనలో తెలియజేసింది.

NSD

సింధూర్ రియాక్షన్స్

పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా భారత సైన్యం గత రాత్రి చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కి దేశవ్యాప్తంగా అన్ని వర్గాల నుంచి పూర్తి స్థాయి మద్దుతు లభిస్తోంది. భారత సైన్యం తీసుకున్న ఈ సాహసోపేతమైన చర్యకు వందనం చేశాయి.

భారత సైనిక దళాలు చేపడుతున్న చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతును, సహకారాన్ని అందిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అంతకు ముందు ఆయన సామాజిక మాద్యమంలో ఒక ప్రకటన జారీ చేస్తూ...... మొదట తాను దేశ పౌరునిగా సైనిక దళాలను సమర్థిస్తున్నట్లు ప్రకటించారు.

హైదరాబాద్ నగర పోలీసు కమీషనర్ సివి ఆనంద్, హైదరాబాద్ కలెక్టర్ ఇతర అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని ప్రభాకర్ తెలిపారు.

---------పొన్నం ప్రభాకర్ సౌండ్ బైట్ ---------

ఆపరేషన్ సింధూర్ ను ఎంతో ఆలోచించి అన్ని విభాగాలు కలిసి చేసిన ఆపరేషన్ అని విశ్రాంత ఆర్మీ కమాండర్, లెఫ్ట్ నెంట్ జనరల్ సురేంద్రనాధ్ చెప్పారు. దీనికి ప్రతీకార చర్యలు వుండవచ్చునని, అయినప్పటికీ అందుకు సైన్యం సిద్ధంగా వున్నట్లు ఆయన తెలిపారు.

........సౌండ్ బైట్ లెఫ్ట్ నెంట్ జనరల్ సురేంద్రనాధ్.........

పెహల్గామ్ లో ఉగ్రవాదులు దాడిలో మరణించిన 26 మంది పర్యాటకుల కుటుంబాల్లో ఏర్పడిన విషాదానికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ చేసిన ఆపరేషన్ సరైనదని విశాఖపట్నం లోని రిటైర్డ్ కల్నల్ శ్రీనివాస్ అన్నారు.

----విశాఖ పట్నం రిటైర్డ్ కల్నల్ శ్రీనివాస్ వాయిస్ బైట్ ----

కరీంనగర్ జిల్లాకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి కిషన్ స్వామి ఆపరేషన్ సిందూర్ పై తన అభిప్రాయం వ్యక్తం చేసారు.

-----కరీంనగర్ కిషన్ స్వామి ----

- ఎమ్.ఎస్.ఎమ్, ఎమ్.ఎస్.ఎల్, ఎన్.ఎస్.డి.,డెస్క్, పిటిసి కరీంనగర్,

Revised ఆపరేషన్ సిందూర్-BRS:

BRS అధినేత K చంద్రశేఖర్ రావు ఆపరేషన్ సిందూర్ పై స్పందిస్తూ, భారత సైన్యం ప్రదర్శించిన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా గర్వపడుతున్నానన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏ రూపంలో వున్నా, ఏ దేశంలో వున్నా, ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే అనీ, ఉగ్రవాదం అంతం కావాల్సిందేనాన్నారు. ఈ విషయంలో సానుకూలంగా ఆలోచించే ప్రపంచ శక్తులు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు.

MSL

మాక్ డ్రిల్

పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల్లో ఈ రోజు సాయంత్రం 'ఆపరేషన్ అభ్యాస్' పేరుతో డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా నగరమంతా సైనర్ల మోత మోగనుంది. సైరన్ వినిపించగానే బహిరంగ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. సాయంత్రం నాలుగు గంటల 15

నిమిషాలకు నగరంలోని సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్‌బాగ్ డీఆర్‌డీవో, మౌలాలి ఎన్‌ఎఫ్‌సీలో మాక్ డ్రిల్ నిర్వహిస్తారు. పోలీసులు, అగ్నిమాపక, ఎస్డీఆర్ఎఫ్, వైద్య, రెవెన్యూ, స్థానిక అధికారులు ఆయా ప్రాంతాలకు చేరుకుంటారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలో ప్రజలకు అవగాహన కల్పిస్తారు.

PTC MALAKJGIRI

మ్యూజిషియన్

విశాఖపటాని కి చెందిన ప్రముఖ కర్ణాటక గాయని విదుషి అరుంధతి సర్కార్ ఈ రోజు ఉదయం హైదరాబాద్ లో కన్ను మూశారు. ఆవిడ వయస్సు 90 సంవత్సరాలు. ఆకాశవాణిలో అగ్రశ్రేణి కళాకారిణిగా, విశాఖపట్నం కేంద్రం నుండి ఆకాశవాణికి అనేక భక్తి గీతాలను ఆమె పాడారు.

SMS